# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

- ప్రజావ్యతిరేక ప్రభుత్వంపై ప్రజా సమస్యల పరిష్కారానికై అడుగు
- డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
- రైతు రుణమాఫీ, ధరణి, పోడుభూమి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- రైల్వేస్టేషన్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ
- కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన
- జెసి వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందచేత
- హాజరైన పొదెం వీరయ్య, ఎడవల్లి



**శామ్, డిసెంబర్05(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై ప్రజా సమస్యల పరిష్కారానికై రైల్వేస్టేషన్ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ నాయకత్వంలో సుమారు అయిదు వందల మంది జిల్లా వ్యాప్తంగా ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి కలెక్టర్ అనుదీప్‌కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా చర్చించాల్సిన విషయాలు ఈ మాయ ప్రభుత్వం ముందుగా ధరణి పోర్టర్ లో అవకతవకలు తొలగించాలని, లిరైతుల రుణమాఫీ వెంటనే చేయాలని, రైతులకు భీమా, రైతు బందును అందేలా చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర చెల్లించి వెంటనే కొనుగోలు చేయాలని, రైతుల పోడుభూమి సమస్య పరిష్కరించాలని జె.సి వెంకటేశ్వర్లుకి వివరించారు. కేసీఆర్ మాటలు కేవలం తాగినోడు మాటలు నీటిమీద గీతల మాదిరి తప్ప ఒక్కటి కూడా నెరవేర్చిన పాపాన పోలేదని విమర్శించారు. రైతులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం నిలవలేదని, తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా కొనాలని, కొనే వరకు తాము ముందుండి నడిపిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజల రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించే పంటను ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనవచ్చునని, అందుకు ప్రత్యేక నిధులు ఖర్చు చేయాలిసిన అవసరం లేదని, రూ.10వేల కోట్లు ఉంటే రైతుల పంటను కొనొచ్చని, అందుకోసం రూ.2.5 లక్షల కోట్లు రాష్ట్ర బడ్జెట్ నుండి కాస్త నిధులు ఇటు కేటాయిస్తే సరిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి పంటని కొనుగోలు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రైతులతో కలిసి ఫామ్ హౌస్‌ని కప్పేస్తామని, కేసీఆర్ ప్రభుత్వంలో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంత నేత వైస్ రాజశేఖర్ రెడ్డి పొడు రైతులకు పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, రైతులకు నాయ్యం జరగాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుం దన్నారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యదిక మెజార్టీతో అధికారంలోకి రావడం తధ్యమని, ఈ విజయాన్ని ఎవరు ఆపలేరుని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు లక్కినేని సురేందర్ రావు, కొత్తగూడెం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డ్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథొటి పాల్, లక్మిదేవిపల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు, టీపీసీసీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, మహిళ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, గురజాల వెంకట్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్మిదేవిపల్లి మండల ఎస్సి సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్, రాములు నాయక్, చంద్రుగొండ బెండల పాడు ఎంపీటీసీ సురేష్, గోపి, బట్ట విజయ్ గాంధీ, జెబి సౌరి, కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు, పసుపులేటి వీరబాబు, కిసాన్ సెల్ ఏలూరి కొటేశ్వరవు, ఐఎన్‌టీయూసీ నాయకులు జెలీల్, త్యాగరాజు, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, కాలం నాగభూషణం, దళ్ సింగ్ నాయక్, దనియల్, వీరయ్య చౌదరి, రాములు నాయక్, కేశవ్, సీతారాములు, కళ్లెపల్లి రాజు, శనగ లక్ష్మణ్, విరపురం రామలక్ష్మన్, సునీల్, కరీం పాషా, పురిటి నరేష్, వాలి, చంద్రకళ, నాగమణి, కృష్ణవేణి, భద్రాద్రి జిల్లా అయిదు నియోజకవర్గాల పట్టణ, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.







# ఉత్సాహంగా దివ్యాంగుల దినోత్సవం

**శామ్, డిసెంబర్05(కెరటం ప్రతినిధి)**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని సోమవారం ఉదయం 11గంటలకు కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్న టువంటి శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ నుండి వచ్చిన 40 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహంగా పాలొ ్గన్నారు. ఈ కార్యక్రమానికి డిజిఎం పర్సనల్ స్యాము యల్ సుధాకర్ అద్యక్షత వహించినారు. దీనికి ముఖ్య అతిదిగ కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్ హాజరు అయినారు. వీరితో పాటు కొత్తగూడెం ఏరియా టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, శాంతి వెల్ఫేర్ డెఫ్ అండ్ డంబ్ ప్రిన్సిపల్ క్రిసోలైట్, హాజరు అయినారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఆజాదిక అమృత్ మహోత్సవ్‌లో భాగంగా సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాని చేస్తున్నామని, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలిపారు. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్న టువంటి శాంతి వెల్ఫేర్ స్కూల్ నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ సీనియర్ పి.ఓ. పర్సనల్ జి.సుధాకర్, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురలి, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమణ రెడ్డి, శాంతి వెల్ఫేర్ డెఫ్, డంబ్ ఉపాధ్యాయులు, 40 మంది దివ్యాంగులు, సేవా కో-ఆర్డినేటర్ సాగర్, లవన్ కుమార్, ఉమర్, రామాల ప్రసాద్, రాజశేఖర్, మహేశ్, సింగరేణి సేవా సెక్రెటరీలు ఆదిలక్ష్మి, భూలక్ష్మి, అనిత, సేవా సభ్యులు మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.